## الدرس السادس
## ఆరవ పాఠం

### مبطلات الصلاة
### నమాజును భంగపరుచు కార్యాలు

1– తెలిసి, కావాలని మాట్లడడం, అది కొంచమైనా సరే.

2– పూర్తి శరీరముతో ఖిబ్లా దిశ నుండి పక్కకు మరలడం.

3– వుజూను భంగపరిచే కారణాల్లో ఏ ఒకటైనా సంభవించడం.

4– అనవసరంగా ఎడతెగకుండా ఎక్కువ చలనము చేయడం.

5– కొంచం నవ్వినా నమాజు వ్యర్థమవుతుంది.

6– తెలిసి కూడా ఎక్కువ రుకూ, సజ్దాలు, ఖియాం, జుల్సాలు చేయడం.

7– తెలిసి కూడా (రుకూ, సజ్దా వగైరా) ఇమాంకు ముందు చేయడం.

### المسبوق في الصلاة
### మస్బూఖ్

జమాతుతో ఒకటి లేదా ఎక్కువ రకాతులు తప్పిపోయిన వ్యక్తిని మస్బూఖ్ అంటారు.

ఇమాం రెండవ సలాం త్రిప్పిన తర్వాత ఈ వ్యక్తి సలాం త్రిప్పకుండా తప్పిపోయిన రకాతులు వెరవేర్చాలి.

అతను ఇమాంతో ఏ రకాతులో కలిసాడో అదే అతనిది మొదటి రకాతు.

ఇమాంను రుకూ స్థితిలో పొందినవాని ఆ రకాతు అయినట్లే. ఇమాంను రుకూలో పొందకుంటే ఆ రకాత్ తప్పిపోయినట్లే లెక్క.

జమాతు నిలబడిన తర్వాత వచ్చేవారు జమాతును ఏ స్థితిలో చూసినా అదే స్థితిలో కలవాలి. వారు రుకూ, లేదా సజ్దా ఇంకే స్థితిలో ఉన్నా సరే. వారు మరో రకాతు కొరకు నిలబడే వరకు నిరీక్షించవద్దు.

నిలబడి తక్బీరె తహ్రీమ అల్లాహు అక్బర్ అనాలి. రోగి లాంటి ఏదైనా ఆటంకం ఉన్నవారు కూర్చుండి అల్లాహు అక్బర్ అంటే ఏమీ తప్పు లేదు.